REGD. NO. A. 40 | విడి ప్రతి 0-3-0 | శుక్రవారం 16-10-59

# జమీన్‌రైతు

సంపుటి 31 : సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు : సంపాదకుడు :: నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 42

# భారత సౌభాగ్య యాత్రలో ప్రధాని ఆంధ్రమజిలీ

## భూమిహక్కుకు భంగముండదని ఆంధ్రరైతాంగానికి అభయం:

## నెల్లూరులో లక్షమంది ప్రజల స్వాగతం: తిరుపతిస్వామిదర్శనం

ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ ఆంధ్రదేశంలో నాలుగు రోజులపాటు విజయయాత్ర చేశారు. ఎచ్చటబట్టినా లక్షలాది జనం వారిని దర్శించి, ప్రేమాభిమానాలను కురిపించారు. ప్రధాని ఎన్నో దేశ పురోభివృద్ధి కార్యాలకు పునాదిరాళ్లు వేశారు. జరుగుతున్న అభివృద్ధిని గంటలపర్యంతం చూచి సంతసించారు. పూర్తి అయినవాటిని ప్రారంభించారు. పండిట్జీ చెప్పినట్లు, హిమాలయాలనుండి కన్యాకుమారివరకు సాగిస్తున్న భారత సౌభాగ్య యాత్రలో, యీ నాలుగురోజుల వారి ఆంధ్రపర్యటన ఒక మజిలీ అంటే సముచితంగా వుంటుంది.

ఇరవైమూడేళ్ల అనంతరం, భారతప్రధానిగా ప్రప్రథమంగా వచ్చిన శ్రీ జవహర్లాల్‌కు సింహపురి అపూర్వంగా స్వాగతమిచ్చింది. నిప్పులు చెరిగే ఎండలో లక్షమంది స్త్రీలు, పురుషులు, పిల్లలు నిశ్శబ్దంగా కూర్చొని, ప్రధాని ఇరవైనిముషాల ఉపన్యాసాన్ని శ్రద్ధగావిని సంతోష హృదయాలతో సాగనంపారు.

ఆంధ్రదేశ పర్యటనలో నేగాదు, నెహ్రూజీ జీవితంలోనే అపూర్వమైన సంఘటన- జవహర్లాల్ తిరుపతి వెంకటేశ్వరుని దర్శించి, పూజించి, నమస్కరించడం.



ప్రధాని శ్రీ నెహ్రూకు మోయలేని పూలమాలలతో స్వాగతమిస్తున్న నెల్లూరు ప్రథమ పౌరుడు శ్రీ వి. సి. సుబ్బారెడ్డి

ప్రధాని 10 తేది హైదరాబాదులో దిగారు. నైజాం కాలేజీ మైదానంలో రెండు గంటలసేపు ఉపన్యసించారు. తర్వాత వరంగల్లు పట్టణంలో 248 ఎకరాల విశాల స్థలంలో, 90 లక్షల వ్యయంతో నిర్మాణం కానున్న ఇంజనీరింగు కళాశాలకు శంకుస్థాపన చేశారు.

11 తేది ఉదయం, షాద్‌నగర్ పంచాయతీ సమితిని ప్రారంభించుటద్వారా, ఆంధ్రలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు ప్రారంభోత్సవం జరిపారు. పిమ్మట వనపర్తి సంస్థానాధీశుడు, ప్రస్తుతం కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడైన శ్రీ రాజా రామేశ్వరరావు గారి విరాళంతో వనపర్తిలో నెలకొల్పబడిన పాలిటెక్నిక్‌ను ప్రారంభించారు.

12 తేది ఉదయం హైదరాబాదునుండి నాగార్జునసాగర్ చేరి ఏడుగంటలసేపు ప్రాజెక్టు నిర్మాణ కార్యకలాపాలను, నాగార్జునకొండ లోయనుండి త్రవ్వి తీసి భద్రపరచబడిన బౌద్ధ శిథిలాలను పరిశీలించారు. సాయంకాలానికి విజయవాడ చేరి, దాదాపు రెండు లక్షలమంది చేరిన బహిరంగసభలో 142 నిముషాలసేపు సుదీర్ఘోపన్యాసం గావించారు. ప్రధాని యీ పర్యటనలో మరెచ్చట యింతసేపు మాట్లాడలేదు.

13 తేది ఉదయం చీరాల చేరి, నూరు ఎకరాల ప్రదేశంలో, 40 లక్షల పెట్టుబడితో, సహకారసూత్రంపై చేనేత పారిశ్రామికులచే నిర్మాణం కానున్న, సన్ననూలు [illegible] మిల్లుకు శంకుస్థాపన గావించారు.

### నెల్లూరులో

ప్రధాని నెల్లూరు వస్తున్నారనేవార్త మారుమూల గ్రామాలకుగూడా ప్రాకిపోయి, 13 తేది తెల్లవారేసరికే నెల్లూరుకు జనప్రవాహం ప్రారంభమైంది. సభా ప్రదేశమైన దర్గామిట్టకు ఎన్ని మార్గాలున్నవో అన్నీ ఉదయంనుండి ప్రజలతో సందులేకుండా పోయినవి. ప్రధాని ప్రత్యేకరైలు సభాస్థలం చేరునప్పటికిగూడా వారి దర్శనార్థం వస్తున్న ప్రజలరాకలకు అంతంకనిపించలేదు.

దర్గామిట్టలో, 1915లో మహాత్మాగాంధీ [illegible] చోటనే, యీ సభకూడా ఏర్పాటు చేయబడింది. కొండాయపాలెం రైల్వే క్రాసింగ్ నుండి, సభాస్థలంవరకు రోడ్డుకిరువైపుల త్రివర్ణ పతాకతోరణాలు, వివిధ పుష్పతోరణాలతో మనోజ్ఞంగా అలంకరించబడింది. ప్రధాని కాలు పెట్టేచోటెల్లా ఎర్రని కార్పెట్ పరువబడింది. 'విజయ' కళాకారులచే చిత్రించబడిన స్వాగత ఫలకం రైల్వే క్రాసింగ్ వద్ద ఎంతో [illegible] నిలిచి, స్వాగతమిచ్చి, తిరుగుముఖాన "[illegible]" అని ఆశీర్వదించింది. వేదిక 25 అడుగుల ఎత్తున, సభాస్థలంలో ఎవరు మనిషికిగూడా కనుపించేటట్లు ఏర్పాటు చేయబడింది. [illegible] 36 స్తంభాలు అమర్చబడినవి.

వేదికచుట్టూ "[illegible]", [illegible] [illegible] [illegible],

—[illegible]

జవహర్‌లాల్!
జిందాబాద్ !!

★

Space Donated by
Rayavarapu Sankariah & Sons,
CLOTH MERCHANTS
NELLORE.




## ● సంచారికి వినిపించిన కృశ్చేవ్-మావో సంవాదం
## ● సోషలిజమా? లేక అన్యత్రా సాధించగల సోషలిజం తాత్పర్యమా?
## ● కేరళేతర ప్రాంతంలో కమ్యూనిస్టుపార్టీకిగల రాజకీయబలం స్థగితమైపోయింది!

ఇది సంచారికి వినిపించిన విషయం — కృశ్చేవ్-మావో సంవాదం.

మావో: స్వాగతం, సుస్వాగతం కృశ్చేవ్ భాయ్!

కృశ్చేవ్: వందనం, వందనం, ఆనందం, బ్రహ్మానందం, మావో భాయ్!

మావో: ఉభయకుశలోపరి, అమెరికా నుంచి ఏమి తెచ్చావు?

కృశ్చేవ్: ఏమీ లేకుండా, కొంత వదిలేసి వచ్చాను; మొండిపట్టు విడిచిపెట్టి వచ్చాను. శక్తివున్న శత్రువుతో సగౌరవంగా సమ్మతిగా మాట్లాడుకోవచ్చునని అర్థమిచ్చినాను.

మావో:- ఇదా నీవు సాధించిన ఘనకార్యం? ఇందుకోసం నీ విశ్రాంతి త్యాగం చేయవలసి వచ్చెనా, మిత్రమా?

కృశ్చేవ్:-అనంగనే, దాని మర్మమే నీవు గ్రహించవలె, సోదరా! శత్రువర్గానికి, అంతదూరం వెళ్లి, వారి ఆతిథ్యం అనుభవించి, సంతృప్తినభినయించి, వారి కోర్కెను తీర్చివచ్చాను. 'కాలమానం' నావద్దవున్నది. దానివనుసరించి, జాగ్రత్తగా నేను నడుస్తున్నాను. నీవద్దవుండిన 'కాలమానం' పోయినట్లుంది. అందుకే ఈ ఎగుడు దిగుడు!

మావో:-నిజం తెలిస్తే నీవట్లా మాట్లాడవు! నీ కండ్లకేదో మైకం క్రమ్మింది. అమెరికన్ల అసాధ్యులు. నిన్ను తాత్కాలికంగా లొంగదీశారు. కాని, నీవు తిరుగుడిగానే రాగల పరిమాణాన్ని కట్టుకోగలవు. ఇక మా సంగతి వింటావా! ఇండియాపట్ల, నెహ్రూపట్ల మా కెట్టి ఆదరణవుండేదో నీకు తెలియనిది కాదుగదా! మేము ఏమపరాధం చేశామని మామీద విరుచుకు పడడం?

కృశ్చేవ్: అరేభాయ్! ఇండియా, నెహ్రూ మిమ్మల్ని గూర్చి అట్లే అంటున్నారేయ్!

మావో: నిజమా? అట్లాగా? ఎంతవిచిత్రమిదంతా? మేము నేడుకాదు నాటినుంచీ చైనా ప్రాంతాలనబడేవాటిని సరిహద్దులలో సరిదాముకొంటూ వస్తున్నాము. ఒక్కరివ మావాండ్లు మా ద్దమీరితే మేము మందలించమా? కాగా, ఇండియా సేనలు పూనాలో మరెక్కడనో విశ్రాంతి స్థావరాలలో వుంటూ వుంటే, సరిహద్దున అవి వుండ లేనట్లుంటే, మేము ఆ ప్రాంతాన్ని జాగ్రత్త చేసినందుకు మాకు నీలాపనిందలా? మేము గట్టిగా చర్య జరపకుంటే టిబెట్ ఎగిరిపోయేదిగదా! నీవే చెప్పు, కామ్రేడ్, టిబెట్ మనదా, వారిదా?

కృశ్చేవ్: అదంతా సరేభాయీ, మాట లెందుకు మీరు మిగిలింగ?

మావో: మేమా మాటలు మిందవన్నది? అంతర్జాతీయ ప్రఖ్యాతిగల నెహ్రూ మామీద నిందలన్నీ మోపితే, నోరుమూసుకొని వుండమంటావా, కామ్రేడ్?

కృశ్చేవ్: ఇంతకూ నీవు నిర్ణోషివి! అంతేనా నీవనేది?

మావో: నీకు తెలియదు కామ్రేడ్! ఆ నెహ్రూ సమయానుకూలంగా మాట త్రిప్పేస్తాడు. ఇదంతా ఆతడు లేవదీసిన గొడవ! మళ్లీ, తనకేమీ ఇందులో లోక తాపాలు లేనట్లు నటిస్తాడు! అందుకేగదా, మేము ఢిల్లీలో జరిగే 'వ్యవసాయపు సంతలో' పాల్గొనడంలేదు! మీరు పొండి, అమెరికన్లు పొండి, మేము రాము!

కృశ్చేవ్: అదేమిటి, కామ్రేడ్! అదేమీ బాగాలేదు. పూరి మీద అలిగి తినకటే ఎవడో చెరువులో......

మావో: మీకంతా అట్లానే వుంటుంది మా పని! మమ్మల్ని తప్పులెంచడంకన్న మీకేమి పనివున్నదీరోజుల్లో?

కృశ్చేవ్: అంతకోపమెందుకు కామ్రేడ్! కమ్యూనిస్టులం కార్యసాధకులం కావాలోయ్, బాబూ!

మావ్: టిబెట్ లో మేము కార్యం సాధించలేదా?

కృ: అట్లనా సాధించేది? ఇంకా నయం. నీరియా కమ్యూనిస్టుపార్టీ నాయకుణ్ణి పిల్చి, తీవ్రవాదుల నాయకులను తిట్టించినట్లు, ఇండియా కమ్యూనిస్టు నాయకులను పిల్చి మీ 'పార్లమెంటు' పద్ధతిలో వారిచేత నెహ్రూ ప్రభుత్వాన్ని 'ఖండించలేదు'! ఇదేనా వివేకం?

మావ్: అవును! వివేకం మీవద్దనే మేము నేర్చుకోవలెగదూ!

కృశ్చేవ్: అహాహా! మీరే యా గుణశాలిగదా! స్టాలిన్ కాండను చేసి వెల్లడించినప్పుడు, మీరేగదా మాకు 'వివేకం' చెప్పింది? ఏమైపోయిందా వివేకం ఇంతవరకూ చెప్పు?

మావో: ఓహో! ఇది క్రుశ్చెవ్ మీరీలాగ వదుకున్నదే! ఇక ఈ తీరు సంవాదం చాలించాం. కాని, నీవు మిత్రభావంతో చెప్పదలచిందేదో చెప్పు, వింటాను.

—కొంత 10-వ పేజీలో


మద్రాసులో ఇండియన్ వాల్వ్సు కంపెనీకి కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కానుంగో ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు. చిత్రంలో కూర్చున్నవారు ఎడమవైపు శ్రీ కానుంగో; కుడివైపు మద్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ వెంకటరామన్. నిల్చున్నవారిలో ఎడమవైపువారు పై కంపెనీ డైరెక్టరు శ్రీ సి. ఆర్. రావు (గూడూరు).

# రాజధాని కబుర్లు

*** ధరణీకొంత్ ***

## ● ఆంధ్రరాజధానిలో తెలుగుకు పట్టిన దుర్గతి
## ● తిరుగా పిడతల్జీయే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు
## ● తెలంగాణాలో స్వతంత్రపార్టీ పరిస్థితి

ఈ వారు ఆంధ్రరాజధాని నగరంలో చదువరులపరీక్ష ఒకటివుంది. పొల్లుపోకుండా ఒక ప్రభుత్వ కార్యాలయపు పైన బోర్డుమీది మాటలను సరిగా చదవగల్గేవారికి 'సాహిత్యప్రకాండ' బిరుదం కూడ సరిపోదేమో!

కాచిగూడా స్టేషన్ కు అత్యంత సమీపంలో, ముఖ్యమంత్రితో సహా అందరు మంత్రులు రాకపోకలు చేయవలసిన రోడ్డుమీద, విధిగా త్రొక్కవలసిన మెయిన్ రోడ్డుమీద "రీజియనల్ అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్తు" ఆఫీసువుంది. బోర్డుమీద ఇంగ్లీషు అక్షరాలు చక్కగా చదువువచ్చినవారు వ్రాసినదానిలాగా లేవుంది. కాని తెలుగువారి రాజధానియైన భాగ్యనగరమనే యీ హైదరాబాద్ లో, ఆంధ్రసాహిత్య అకాడమీని, సారస్వత పరిషత్తు, ఇంకా అనేక యితర తెలుగు సాహిత్యసమితులను, తెలుగుభాషాభిమానులను పరిహాసం చేసేట్లుండా బోర్డుమీది తెలుగు చేసి, ఆ బోర్డుమీదవున్న అక్షరాలు వున్నవి వున్నట్లు యిక్కడ వ్రాస్తున్నా. ఇది తిన్నగా చదువగల్గ పండితుడు యూనివర్సిటీ తిక్కన జయంతిలో శ్రీ తిక్కవరపువారు చక్కని బహుమతి యిస్తే బాగుంటుందేమో! ఆ బోర్డుమీదిమాటలు — "ర్జినల్ డైస్కటర్ ఆఫ ప్బలిక్ హెల్త్"

తెలుగు నుడికారంకు ఒక కమిటీ, లిపి సంస్కారానికి ఒక కమిటీ, ఇట్లా తెలుగు భాషాభివృద్ధికి ఎన్నో కమిటీలు నియమించి, యెందరో తెలుగు కవులను, కళాకారులను సాహిత్య అకాడమీ పోషిస్తున్నది. లలితకళలలో ఒకటైన పెయింటింగు, డ్రాయింగు

—కొంత 10-వ పేజీలో




# నెల్లూరులో ప్రధాని శ్రీ నెహ్రూ: మరికొన్ని చిత్రాలు



ప్రధానికి స్వాగతమిచ్చుటకు రైలువద్ద చేరిన శాసన సభ్యులను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శ్రీ నెహ్రూకు పరిచయం జేస్తున్నారు. పార్లమెంటు సభ్యులు శ్రీ లక్ష్మీనరసారెడ్డి, అంజనప్ప; శాసనసభ్యులు పంగల్లు కోదండరామరెడ్డి, దివి కొండయ్య చౌదరి, దిరిశాల వెంకట రమణారెడ్డి, మౌలాసాహెబ్ గారలను చిత్రంలో చూడవచ్చు.



ముఖ్యమంత్రితోగూడా వేదిక వద్దకు నడచివస్తున్న శ్రీ నెహ్రూ



ప్రధాని దర్శనార్థం విచ్చేసిన ప్రజాసముద్రంలో కొంత భాగం



వేదికమీద వుపన్యసిస్తున్న ప్రధాని:
ప్రధాని వుపన్యాసాన్ని తెనిగిస్తున్న ముఖ్యమంత్రి



సభకు విచ్చేసిన వేలాది స్త్రీల దృశ్యం



పండిట్జీ దర్శనభాగ్యం కొరకు ఓపికగా గొడుగులలో కూర్చొనివున్న అమెరికన్ దొరసానులు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore.